RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ - సంపుటి : 09- సంచిక : 152- పేజీలు : 5 - వెల : రూ : 2 - గురువారం 26, సెప్టెంబర్ 2024

## హై లైట్స్



## బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తెలుగు

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : రాష్ట్రాలతోపాటు.. పలు రాష్ట్రాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ తరుణంలో భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది.. వచ్చే మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన నిన్నటి అల్పపీడనము పశ్చిమ వాయవ్య దిశగా పయనించి ఈరోజు తక్కువగా గుర్తించినట్లు వాతావరణ శాఖ పేర్కొంది. అయితే, దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్గఢ్ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ.ల ఎత్తు వరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపునకు వంగి ఉంటుంది. ఉత్తర కొంకణ్ నుంచి దక్షిణ బంగ్లాదేశ్ వరకు ఉపరితల ద్రోణి దక్షిణ ఛత్తీస్గఢ్ అంతర్భాగముగా సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపునకు వంగి ఉంటుంది. షియర్ జోన్ లేదా గాలులకోత ఉత్తర భారతదేశ ద్వీపకల్పములో సుమారు 16ీఉత్తర అక్షాంశం వెంబడి సగటు సముద్రమట్టానికి 3.1 కి.మీ నుండి 7.6 కి.మీ ఎత్తులో విస్తరించి, ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపు వంగి పైన చెప్పబడిన ద్రోణితో విలీనమైనది. వీటి ప్రభావంతో వచ్చే మూడు రోజులు ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఎలా

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ఓ% యానాం:-బుధవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ బీ-బుధవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలాచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షము కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.



అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# సీఎం రేవంత్ రెడ్డి

సమీక్ష..



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై దసరా నాటికి కమిటీల ఏర్పాటు..!

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ఇళ్లు లేనివారికి రేవంత్ రెడ్డి సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారుల ఎంపికకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలాగే నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సీఎం సూచించారు.ఇళ్లు లేనివారికి రేవంత్ రెడ్డి సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది. లబ్ధిదారుల ఎంపికకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలాగే నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఎంపికైన లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.ఇందిరమ్మ కమిటీలను గ్రామ, వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఇందుకు సంబంధించి విధివిధానాలు ఒకటి రెండు రోజుల్లో రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైనవారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇక ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే, ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందన్నారు సీఎం. ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం అధికారులను దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సీఎం ఆదేశించారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే,ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అదేశించారు.

## దసరా పండగకు ముందు

# రైతులకు శుభవార్త..




డిల్లీ - వాస్తవ తెలంగాణ : రైతులకు ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా రైతులు ప్రతి ఏడాది రూ.6000 అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు విడతల్లో రూ.2000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది కేంద్రం. అయితే ఇప్పటి వరకు రైతులు 17వ విడత డబ్బులు అందుకున్నారు. ఇప్పుడు 18వ విడత రావాల్సి ఉంది. ఈ విడత కూడా వచ్చేందుకు సమయం ఆసన్నమైంది. నవరాత్రి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ 18వ విడతను విడుదల చేసే తేదీని ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు 9 కోట్ల మంది పేద రైతులకు పిఎం కిసాన్ యోజన కింద రూ.2,000 అందజేయనున్నారు.పీఎం కిసాన్ యోజన వెబ్‌సైట్ ప్రకారం, దాని 18వ విడతను 5 అక్టోబర్ 2024న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేస్తారు. ఈ పథకానికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది.ఎయిర్‌టెల్ యూజర్లకు బిగ్ అప్‌డేట్- కొత్త సర్వీస్ ఈ రాత్రి నుంచేఏటీఎంల నుంచి క్యాష్ డిపాజిట్ పరిమితి నిబంధనలు మార్పు..పథకం ప్రయోజనాలను పొందడానికి తప్పనిసరి:
మీరు మీ ఖాతాలో పీఎం కిసాన్ యోజన డబ్బును స్వీకరించాలనుకుంటే, మీరు పీఎం కిసాన్ పోర్టల్‌లో చేయడం తప్పనిసరి. పీఎం కిసాన్ యొక్క లేని వారు పథకం ప్రయోజనాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు.పి ఏం కిసాన్ పోర్టల్‌లో, మీరు మొబైల్ నంబర్, ఆధార్ కార్డ్ సహాయంతో ఓటీపీ సహాయంతో మీని పూర్తి చేయవచ్చు. మీరు దీన్ని చేయలేకపోతే, మీ సమీప కామన్ సర్వీస్ సెంటర్ )ని సందర్శించడం ద్వారా మీరుపనిని పూర్తిచేయవచ్చు.ఇంతకుముందు, ప్రభుత్వం జూలైలో పిఎం-కిసాన్ యోజన యొక్క 17వ విడతను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం 2019లో ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే, ఇది డిసెంబర్ 2018 నుండి అమలులోకి వచ్చింది.

## ఏపీలో నామినేటెడ్

# పదవుల జాతర..

అమరావతి - వాస్తవ తెలంగాణ : కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల జాతరకు తెరలేచింది. వంద రోజుల పాలన పూర్తిచేసుకున్న వేళ 20 కార్పొరేషన్లతో పాటు మొత్తం 99నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేనివారికి పొత్తుల్లో టిక్కెట్లు త్యాగం చేసిన వారికి ప్రాధాన్యం దక్కింది. అలాగే కూటమి గెలుపు కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన వారికి పదవులు కట్టబెట్టారు. కీలకమైన పోస్టుల భర్తీలో పీటముడి వీడకపోవడంతో ఇన్ని రోజులు వాయిదా వేస్తూ వచ్చారు. పలు దఫాలుగా సమావేశమైన కూటమి నేతలు చర్చించుకొని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ 20 కార్పొరేషన్లలో టీడీపీకి 16, జనసేనకు 3, బీజేపీకి 1కి ఇచ్చారు.. మొత్తం 99 మందితో జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది.20 కార్పొరేషన్లకు చైర్మన్లు, సభ్యుల ప్రకటనఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ వైస్ ఛైర్మన్‌గా మునిరత్నంకి ఛాన్స్ ఇచ్చారు. ఏపీఐఐసీ ఛైర్మన్‌గా మంతెన రామరాజు, 20సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్‌గా బీజేపీ నేత లంకా దినకర్, శాప్ ఛైర్మన్‌గా రవినాయుడు, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్, హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్‌గా బత్తుల తాత్య బాబు, ట్రైకార్ ఛైర్మన్‌గా శ్రీనివాసులు, మారిటైమ్ బోర్డ్ ఛైర్మన్‌గా దామచర్ల సత్య పేర్లు ప్రకటించారు. అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా పీలా గోవింద్, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పిల్లి మాణిక్యరావు, స్టేట్ కన్‌జ్యూమర్ ప్రొటెక్షన్స్ కౌన్సిల్ ఛైర్మన్‌గా పీతల సుజాత, %మీవీజు%డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా శివశంకర్ (జనసేన), సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సీతారామ సుధీర్ (జనసేన), ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా వజ్జా బాబూరావు, ఏపీ టిడ్కో ఛైర్మన్‌గా అజయ్ కుమార్ (జనసేన), సీడ్ ఏపీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా దీపక్ రెడ్డి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మన్నె సుబ్బారెడ్డి, పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నందం అబదయ్య, టూరిజం డెవల్‌మెండ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీను ప్రకటించారు.సీట్లు త్యాగం చేసిన వారికి ఇప్పుడు పదవుల్లో ప్రాధాన్యత..నెల్లూరు మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ ఇప్పుడు వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అయ్యారు.. ఎలక్షన్ ముందు నెల్లూరు రూరల్ టీడీపీ టికెట్ ఆశించారు. కానీ కోటంరెడ్డి కారణంగా ఆ సీటు దక్కలేదు. అయినప్పటికీ పార్టీ కోసం పనిచేసిన అజీజ్‌కు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఇచ్చారు.ఇక.. డోన్‌లో ముందుగా టికెట్ మన్నె సుబ్బారెడ్డికి అనౌన్స్ చేశారు.. కానీ తర్వాత కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డికి టికెట్ మార్చారు. పార్టీ కోసం త్యాగం చేసి పనిచేసిందుకు ఇప్పుడు సుబ్బారెడ్డికి నామినేటెడ్ పదవి దక్కింది. ఆయన సీడ్



డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అయ్యారు..ఉండి నియోజకవర్గంలో మొన్నటి సిట్టింగ్ రామరాజు.. రఘురామకృష్ణంరాజు కోసం తన టికెట్ త్యాగం చేసినందుకు ఆయనకు కూడా నామినేటెడ్ పదవి దక్కింది.. రామరాజు ఇప్పుడు ఛైర్మన్ అయ్యారు..ఇక.. కర్రోతు బంగార్రాజు నెల్లిమర్ల టీడీపీ టికెట్ ఆశించారు. కానీ పొత్తులో భాగంగా జనసేన నుంచి లోకం మధవి అక్కడ పోటీచేసింది. జనసేన కోసం సీటు త్యాగం చేసిందుకు కర్రోతు బంగార్రాజుకి కూడా ఇప్పుడు పదవి దక్కింది. ఆయన మార్క్‌ఫెడ్ ఛైర్మన్ అయ్యారుఇక.. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ అనకాపల్లి టికెట్ వదులుకున్నందుకు ఆయన్నూ పార్టీ గుర్తించిందనే చెప్పాలి.. అనకాపల్లి టికెట్ జనసేన నేత కొణతాల రామకృష్ణకు వెళ్లడంతో పీలా గోవింద్‌కు కీలక పదవి ఇస్తామని అప్పుడే పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గా పీలా గోవింద్‌కు పదవి దక్కింది.ఇక మచిలీపట్నం %వీూ% టికెట్ త్యాగం చేసినందుకు కొనకళ్ల నారాయణకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన ఆర్టీసీ ఛైర్మన్ అయ్యారు.

## నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఉపాధ్యాయులు నియమించాలి

### : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి- డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 25( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని టీచర్లు లేని స్కూల్స్ లో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని అదనపు తరగతి గదులు నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈ.వి.నర్సింహ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం సమర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల గల ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చిల్కానగర్ డివిజన్ లోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో 560 మంది పిల్లలు చదువుతున్నారని వారికి ఉపాధ్యాయుల కొరత ఉందని ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ,ఇంగ్లీష్ ,గెజిటెడ్ హెడ్మాస్టర్ , లేక విద్యార్థులకు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి కి తెలపడం జరిగింది. వెంటనే డి ఓ ఈ నరసింహారెడ్డి ఎమ్మెల్యే ఇచ్చిన వినతి పత్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, జిల్లా డిఇఓ లకు చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థలకు చేరిన పాఠశాల తరగతి గదులను నూతన తరగతి గదులు నిర్మించాలని లక్ష్మారెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇచ్చిన ప్రతిపాదనను వెంటనే సిఇ కి ఎండోస్ చేస్తూ ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఇవే కాకుండా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని డి ఓ ఈ నర్సింహా రెడ్డి ఎమ్మెల్యే కి తెలియజేశారు.ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

- హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి చేతన హరీష్ ఆధ్వర్యంలో





**హబ్సిగూడ, సెప్టెంబర్ 25( వాస్తవ తెలంగాణ ):** జనసంఘ్ పూర్వ అధ్యక్షులు అఖిలభారత బీజేపీ మాజీ అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ అధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ఆయన రచించిన సిద్ధాంతాలనే ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టత కొరకు పాటుపడుతున్నారనిచెప్పారు. వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారంగా ఉండాలన్న ఆయన, భారతదేశం ఒక స్వతంత్ర స్వతంత్ర దేశంగా ఉండాలని భావించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి భావనలపై భారతదేశం ఆధారపడి ఉండకూడదని భావించిన వారు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి,చింతకింది ప్రవీణ్, రంగరవి,అల్కాపురి సురేష్, హరిబాబు, ముశిగంపల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఇండోర్ లో పర్యటించిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు





**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( వాస్తవ తెలంగాణ ):** జిహెచ్ఎంసి కార్పొరేటర్ల స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ ఇండోర్ ప్రాంతంలో కార్పొరేటర్ల బృందం పర్యటించారు. ఇండోర్ మేయర్ భార్గవ్ ని కలిసి మున్సిపల్ కార్పొరేషన్ లో వారితో సమావేశం నిర్వహించి అక్కడ చెత్త సేకరణ.. ప్రాసెసింగ్ విధానాలపై చర్చించడం జరిగింది. ఇండోర్ సిటీ స్వచ్ఛతలో ప్రథమ స్థానం లో నిలిచి 7 సార్లు జాతీయ అవార్డులు గెలుచుకుంది కాబట్టి మేయర్ బృందం అధికారులతో స్వచ్ఛత సాధించే అంశాలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో పాటు హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మీర్పేట్ హెచ్ బీ కాలనీ కార్పొరేటర్ శ్రీ జెరిపోతుల ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలు ఉన్నారు.

## జ్యోతి టీషాప్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**రామంతపూర్, సెప్టెంబర్ 25( వాస్తవ తెలంగాణ ):** రామంతాపూర్ ప్రగతి నగర్ లో ఏర్పాటు చేసిన జోతి టీ షాప్ ను ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పరమేశ్వర్ రెడ్డి గారు విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో రఫీక్ ,నామ్ రాజ్ రెడ్డి ,ఆకారపు అరుణ్ ,ఉపేందర్ రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఉదయ్ భాస్కర్ గంగపుత్ర ,షాగా శ్రీధర్ ,సతీష్ గౌడ్ ,అరుణ్ సాయి ,భాస్కర్ ,శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ వరద బాధితులకు గూడూరు రెండవ పట్టణ

## టిడిపి కార్యకర్తలు లక్ష రూపాయల విరాళం



వాస్తవ తెలంగాణ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం గూడూరు రెండవ పట్టణం కు చెందిన 4వ క్లస్టర్ ఇన్ ఛార్జ్ బిల్లు చెంచురామయ్య, 18 వ యూనిట్ ఇన్ ఛార్జ్ అబ్దుల్ రహీం, 15వ యూనిట్ ఇన్ ఛార్జ్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ , పట్టణ ఉపాధ్యక్షుడు ఆరికట్ల మస్తాన్ నాయుడు లు కలిసి గూడూరు పట్టణ బిసి కాలనీ నందు జరిగిన ప్రజావేదిక కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ లక్ష రూపాయలు చెక్కును విజయవాడ వరద బాధితులకు విరాళంగా అందజేయడం జరిగింది. ఇందిరానగర్, జానకిరాంపేట మాళవ్య నగర్ , దిగువ వీరారెడ్డిపల్లి పల్లి నరసింగరావు పేట, బిసి కాలనీ కి చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ఎగువ వీరారెడ్డి పల్లి కి చెందిన ఎస్.సి. ఉద్యోగులు కలసి ఈ విరాళాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, నిమ్మకాయలు నరసింహులు, హరిబాబు,శంకర్ నాయుడు, కేశవ్ నాయుడు, అశోక్ నాయుడు, రమేష్ నాయుడు, లక్ష్మణ్ రావు, ఆరీఫ్, మస్తాన్, వాసుయాదవ్, మురళి నాయుడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆలూరు లో రైతులకుసబ్సిడీ పప్పు శనగ

## విత్తనాలు అందజేయాలి

- ఏపి రైతు సంఘం

-తహసీల్దార్ గోవిందు సింగ్ కు వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు.




కర్నూలు జిల్లా ఆలూరు సెప్టెంబర్ 25 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు తాసిల్దార్ కార్యాలయం ముందుప్రభుత్వం రైతులకు 50శాతం సబ్సిడీ పప్పు శనగ నాణ్యమైన విత్తనాలు అందజేయాలని ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి యు.ఈరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బుధవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు సకాలంలో సబ్సిడి విత్తనాలు పంపిణీ చేయాలని,కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం క్రింద ఇస్తానన్న హామీ 20వేలు ఇవ్వాలని కోరారు.2023 ఖరీఫ్ పెండింగ్ లో ఉన్న పంట నష్ట పరిహారం అందించాలని,కౌలు రైతులకు భూ యజమాని తో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని,మోటర్లకు మీటర్లు పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలపై నిర్ణయాలను ప్రకటించాలని తహసీల్దార్ గోవిందు సింగ్ కు వినతిపత్రం అందజేశారు.సిఐటియు నాయకులు కెపి.నారాయణ స్వామి,షా,క్రిష్ణ,పరమేష్ గౌడ్,శేకన్న, రామంజి,మైన పాల్గొన్నారు.

### 16 మరియు 18 సచివాలయాల పరిధిలో

## ఇది మంచి ప్రభుత్వం వార్డు సభ



**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్**

గూడూరు, వాస్తవ తెలంగాణ . : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఎన్.డి.ఎ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులు పాలనలో సంక్షోభంలో ను సంక్షేమం,అభివృద్ధి సమంగా తీసుకెళుతూ శభాష్ అనిపించుకుంటూ, ప్రజలు సమస్యలు తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం చివరి రోజు కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశానుసారం గూడూరు పట్టణంలోని 24, 26 వార్డులో పరిధిలోని 16 మరియు 18 వ సచివాలయాల వార్డు సభ నేడు జానకిరాం పేట లో నిర్వహించడం జరిగిందిఈ సభ 18 వ సచివాలయం అడ్మిన్ రాధాక్రిష్ణ అధ్యక్షతన, మాజీ కౌన్సిలర్ లు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు 1000 రూ!! పెంచి, ఏప్రిల్ నుండి అరియర్స్ తో కలిపి 7000 తతతఇవ్వడం జరిగిందని, ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం జరుగుతోందని, నిరుద్యోగ యువతకు అండగా 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడం జరిగిందని, పేదల కోసం అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. గత ఐదు ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అంటే చెప్పుకోలేని దుస్థితిలో ఆంగ్ల రాష్ట్ర ప్రజలు ఉన్నారని కానీ నేడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎన్.డి.ఎ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రుల రాజధాని అమరావతి అని తలెత్తుకుని గర్వంగా చెప్పుకునే స్థితికి చంద్రబాబు నాయుడు తీసుకొని వచ్చారని, కేంద్రం నుంచి వరద సాయం 400 కోట్లు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని, వరదలు వలన నష్టపోయిన వారిని అహర్నిశలు శ్రమించి ఆదుకున్న తీరు చంద్రబాబు నాయుడు సమర్థతకు పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు ఇలాంటి మంచి ప్రభుత్వానికి మీ యొక్క మద్దతు అవసరమని అన్నారు గూడూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత ఎమ్మెల్యే సునీల్ కుమార్ గూడూరు మున్సిపాలిటీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెద్ద పెద్ద కాలువలు అన్నిటి నుండి పూడికతీత అలాగే మంచినీటి సరఫరాకు మెరుగైన చర్యలు, లైటింగ్, పారిశుద్ధ్యం మొదలగు సమస్యలన్నిటినీ పరిష్కరించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తిరుపతి పార్లమెంట్ అధికారి ప్రతినిధి బిల్లు చెంచురామయ్య , తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, యూనిట్ ఇన్చార్జ్ ఆవుల వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ పట్టణ కార్యదర్శి పోబాక లక్ష్మి, 16 18 సచివాలయాల అడ్మిన్లు రాధాకృష్ణ, శ్రీనివాసరావు మరియు సచివాలయ సిబ్బంది, వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

## ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్





### - సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి - రామన్నపేట: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అన్నారు. బుధవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పేషెంట్లతో మాట్లాడారు. వారు ఎలాంటి అనారోగ్య కారణాలపై ఆసుపత్రికి వచ్చింది, ఏ గ్రామాల నుండి వచ్చింది, ఎన్ని రోజులయ్యింది, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని, త్రాగే నీరు వేడి చేసి చల్లార్చి తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలున్నా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సహాయం పొందాలని, ప్రభుత్వం అన్ని రకాల పరీక్షలు, మందులు అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పేషెంట్లకు అందుతున్న వైద్యం, అందుకు సంబంధించిన మందులను, రికార్డులను పరిశీలించారు. ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలకు సంబంధించి అవసరమైతే సి.ఎస్.ఆర్. నిధుల నుండి మంజూరు చేస్తామని, గర్భిణీ స్త్రీల ఓ.పి. ఎక్కువ ఉన్నందున గైనకాలజిస్ట్, రేడియాలజిస్ట్ లను నియమిస్తామని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ నిర్వహించాలని, వర్షపునీరు పోయేలా ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు ముందస్తు చర్యలలో భాగంగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నానాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఈశ్వర్, తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి, మండల అభివృద్ధి అధికారి యాకూబ్ నాయక్, ఆసుపత్రి వైద్యులు, సివిల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్ , డిప్యూటీ స్టీల్ సర్జన్ నాగేశ్వరరావు, వైద్యులు వరుణ్ రెడ్డి, మాధవాచారి, లింగాయాదవ్, ద్విజ, వైద్య సిబ్బంది లు ఉన్నారు.

## భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు
# జయప్రదం చేయండి - మల్లం మహేష్



వాస్తవ తెలంగాణ ప్రతినిధి – రామన్నపేట: భగత్ సింగ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాల కరపత్రం ని స్థానిక దొడ్డి కొమురయ్య భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కిన మహనీయుడు షహీద్ భగత్ సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం పై పోరాటం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్. ఆయన స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్టా లింగస్వామి కర్లపూడి రాము డివైఎఫ్ఐ నాయకులు మాదాసు రావణ్, రఘువరన్, శివ, కిరణ్, నాగయ్య ,మహేష్, జగదీష్, యాదగిరి నరసింహ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల స్థాయిలోనే వైకల్యాలను గుర్తించాలి



**– ప్రశస్త యాప్‌లో ప్రతీ విద్యార్థి వివరాలు మదింపు చేయాలి**
**– ఐఈ జిల్లా కోఆర్డినేటర్, సీఎంవో పడకంటి శ్రీనివాస్‌రావు**

ఆర్మూర్ సెప్టెంబర్ 2వాస్తవ తెలంగాణ ప్రతినిధి : లిక్కి సావన్ కుమార్

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల్లో ఉన్న వైకల్యాలను పరిశీలించి ప్రశస్త యాప్‌లో నమోదు చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులతో పాటు ఆయా తరగతి ఉపాధ్యాయులపై ఉంటుందని సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం జిల్లా కోఆర్డినేటర్. సీఎంవో పడకంటి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణం పెర్కిట్‌లోని మోడల్ స్కూల్‌లో మండల విద్యాధికారి రాజగంగారాం ఆధ్వర్యంలో ఆర్మూర్, ఆలూర్ మండలాల ప్రధానోపాధ్యాయులకు ప్రశస్త యాప్ గురించి అవగాహన, శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల్లో గుర్తించిన వైకల్యాలను మదింపు చేయడానికి సమగ్ర శిక్ష, ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో ప్రశస్త యాప్‌ను రూపొందితంచారన్నారు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతీ ఒక్క విద్యార్థిని పరిశీలించి రిపోర్టును యాప్‌లో పొందువర్చాలన్నారు. యాప్ ఫేజ్%-%1లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానాన్ని స్పెషల్ టీచర్ రామకృష్ణ, ఐఈఆర్పీలు సునీల్, కిషన్, సురేష్ వివరించారు. ఫేజ్%-%2లో ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్(ఐఈఆర్పీ)లు దివ్యాంగులను నిర్ధారిస్తారన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం గుర్తించిన 21 వైకల్యాలను పాఠశాల స్థాయిలోనే గుర్తించి ప్రశస్త యాప్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆలూర్ మండల విద్యాధికారి నరేందర్, పెర్కిట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఆర్మూర్, ఆలూర్ మండలాలకు చెందిన ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు సంతోష్, లత పాల్గొన్నారు.

## క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో
# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు

ఆర్మూర్ సెప్టెంబర్ 25 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: లిక్కి సావన్ కుమార్

ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల యందు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి జన్మదిన సందర్భంగా అతనికి పూలమాలతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ బృందము ప్రిన్సిపల్ ఆర్కే పాండే మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెక్రెటరీ కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ అతని యొక్క గొప్పతనాన్ని, అతను చేసిన సంఘ సేవ, అతడు సంఘసంస్కరణకు ఏ విధంగా కృషి చేశారో, అతను అప్పుడే 360 ఆర్టికల్ జమ్మూ కాశ్మీర్ గురించి ఎంతగా కృషి చేశారో వివంచారు.



## ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రుల
# అరాచకాలను ఎండగడదాం.

### ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశం.
### జిల్లా పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం.

వాస్తవ తెలంగాణ ప్రతినిధి – రామన్నపేట : ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మంత్రుల అరాచకాలను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. అధికార అహంకారంతో ఈ జిల్లా మంత్రులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. వారి అవినీతి ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలతో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నివాసంలో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ చేపట్టనున్న అంశాలు, కార్యక్రమాలను పార్టీ నేతలకు కేటీఆర్ వివరించారు. జిల్లాలో పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు.



**మళ్లీ ఫ్లోరోసిస్ భూతం**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ జిల్లాలో మళ్లీ ఫ్లోరోసిస్ భూతం తెరపైకి వస్తోందని కేటీఆర్ కు జిల్లా పార్టీ నేతలు వివరించారు. అదే విధంగా కాంగ్రెస్ నేతల అరాచకాలు అవినీతి కి అడ్డు అదుపు లేకుండా పోయిందని కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మంత్రుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఏ విధంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నది నియోజకవర్గాల వారీగా కేటీఆర్ కు వివరించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్ని అంశాల్లో అడ్డగోలుగా వ్యవహరిస్తుండటంతో వారిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ కు చెప్పారు.

**స్థానిక నమస్యలపై పోరాడుదాం.**

రాష్ట్ర రాజకీయాలతో పాటు నల్గొండ జిల్లాకు సంబంధించిన స్థానిక అంశాల పైన కూడా మరింత చురుగ్గా ప్రజాక్షేత్రంలో వెళ్దామని స్థానిక జిల్లా నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాలో లేవనెత్తాల్సిన సమస్యలను వారికి వివరించారు. అదే విధంగా పార్టీని మరింత బలోపేతం చేయటంతో పాటు, కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ సమావేశంలో చర్చించారు. త్వరలోనే నల్గొండ జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, గొంగిడి సునీతా రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పీచైర్మన్లు బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ భరత్ కుమార్, కంచర్ల కృష్ణారెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి మరియు పలువురు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జిన్నారం మండల ఎంఈఓ గా కుమారస్వామి బాధ్యతలు

జిన్నారం –వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండల ఎంఈఓ గా చెట్ల పోతారం ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం మండల నోడల్ అధికారి కుమారస్వామి బుధవారం విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు నూతన ఎంఈఓ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎస్.జె.పి.ఐ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా
# జటావత్ నరేష్ నాయక్



ఎల్బీనగర్: సెప్టెంబర్, 25: వాస్తవ తెలంగాణ , న్యూస్: సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జటావత్ నరేష్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కేవీ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేవీ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు చామకూర రాజు ఆదేశాల మేరకు జటావత్ నరేష్ నాయక్ ను తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా నియమితులైన జటావత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, కార్మికులు, కర్షకులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, ఆయా సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడతానని అన్నారు. తనను పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కేవీ గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల్ గౌడ్ తదితరులకు జటావత్ నరేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే





ఆర్మూర్ సెప్టెంబర్ 25, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ప్రభుత్వ హాస్టల్ లో సామాన్యుల పిల్లలు మాత్రమే చదువుతారు అని వారికి కనీస సౌకర్యాలు లేవని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఉదయం నందిపేట్ మండలం, కుద్వన్పూర్ గ్రామం లోఎస్సీ,బీసీ హాస్టల్స్ మరియు ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాల తనిఖీ చేసినరు వసతి గృహాలలో కలియ తిరుగుతూ పిల్లల సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానని అన్నారు పిల్లలతో కలిసి అల్పాహారాన్ని తినడం జరిగింది. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని కనీసం నీటిని వృధా కాకుండా అరికట్టడం లేదు అని పారిశుద్ధ్యం శుభ్రంగా లేదని భవనాలు శిథిలావస్తులు ఉండడంతో విద్యార్థులు ఎమ్మెల్యే గారికి తెలుపడం జరిగింది అలాగే ఉన్నత పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు సరైన సమయనికి రావాలని పిల్లల తల్లితండ్రులు కూడా నెలకు ఒకసారైనా పాఠశాలను సందర్శించాలని విద్యార్థులకు చదువుతోపాటు ఆటలను కూడా ఆడించాలని ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లగా చూడాలని చిన్న చిన్న పనులను కూడా ఉపాధ్యాయులు ప్రభుత్వం ద్వారా పొందాలని చూడడం సమంజసం కాదని ప్రతిదీ ప్రభుత్వం చేయాలంటే కుదరదని నీటి వృధా కాకుండా నల్లలు కూడా ప్రభుత్వం పెట్టాలి అంటే సమంజసం కాదని వంద రూపాయల కోసం ప్రభుత్వం ఇవ్వాలి అంటే ఎంతవరకు కరెక్ట్ అని పది రూపాయలు కానీ వంద రూపాయలు కానీ సొంతంగా భరించాలని మనవి అనుకుంటే ఏదైనా చేయగలుగుతం అని ఈ ప్రపంచంలో అత్యున్నత గౌరవం అంటే ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని ఎమ్మెల్యే అన్నారు ప్రభుత్వంతో మాట్లాడి నూతన భవనాలు గాని హాస్టల్ కు కావాల్సిన వసతులు ఏర్పాటు అయ్యేలా చూస్తాను అని తెలిపారు

# డంపు యార్డుపై వాక్యలు అర్ధరహితం

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి**
**– ప్రెస్ మీట్ లో గుమ్మడిదల బిఆర్ఎస్ నేతల కౌంటర్ ఎటాక్**



గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్: డంపు యార్డ్ పై కాంగ్రెస్ నాయకులు అర్ధ రహిత రాజకీయాలకు తెర తీశారని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వివాదాస్పదంగా మారుతున్న ప్యారా నగర్ లో డంపు యార్డు ఏర్పాటు చేయవద్దంటూ గతంలోనే అన్ని గ్రామాలలో తీర్మానాలు చేసి అప్పట్లోనే అధికారులకు ఎమ్మెల్యే జిల్లా మంత్రులకు వినతి పత్రాలు అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా డంపు యార్డు వద్దంటూ యుద్ధం చేసింది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. అసలు 2013లోనే డంపు యార్డ్ కు స్థలాన్ని కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. దానిని బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలపాటు ఆపిన విషయం తెలుసుకోని మాట్లాడాలన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డంపు యార్డు నిర్మాణం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్లి డంపు యార్డ్ పై జరిగే నష్టాన్ని వివరించగా అదనంగా మంత్రి మండలానికి 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం మీ ప్రభుత్వమే ఉంది కదా డంపు యార్డును ఆపండి మేము కూడా సంతోషించి సహకరిస్తాం. అలాకాకుండా ఇప్పటివరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఒక మంత్రిని కానీ ఎమ్మెల్యేని కానీ అధికారులను కానీ కలిసి వినతి పత్రం సమర్పించ లేకపోయారని ఎవరు ఎప్పుడు ఏం చేస్తున్నారో ప్రజలు అంతా గమనిస్తున్నారనీ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. డంపు యార్డు నిలిపి వేసే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్లు నరసింహారెడ్డి,రాజశేఖర్, హన్మంత్ రెడ్డి, నక్క వెంకటేష్, సంజీవరెడ్డి, మొగులయ్య, దేవేందర్ రెడ్డి,వాసుదేవరెడ్డి,సూర్యనారాయణ, దేవేందర్ రెడ్డి మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశ సాంస్కృతిక సంపద ప్రపంచానికే ఆదర్శం





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల యువ టూరిజం క్లబ్ మరియు చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ తెలిపినారు. విద్యార్థులలో చారిత్రిక ప్రదేశాలు, అక్కడి సాంస్కృతిక సంపద లపై అవగాహన కల్పించుటకు, దేశంలోని పర్యాటక రంగము అభివృద్ధిని ప్రోత్సహించుటకు "నాకు నచ్చిన పర్యాటక ప్రదేశము" అనే అంశముపై వ్యాసరచనను, "పర్యాటక రంగ అభివృద్ధిలో యువత పాత్ర' అనే అంశంపై వకృత్వమును, పర్యావరణహిత మరియు సుస్థిర పర్యాటక రంగం అనే అంశముపై పోస్టర్ పెయింటింగ్ కాంపిటీషన్స్ ను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న అధ్యాపకులు మాట్లాడుతూ భారత దేశము పర్యాటకంగా సంస్కృతి సాంప్రదాయాల పరంగా పురాతన కాలము నుండి ప్రపంచానికే ఆదర్శమని, ఆ పర్యాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిని మరియు దేశంలోని పురాతన కట్టడాలను పరిరక్షించడం, వాటి ప్రాధాన్యతను ప్రజలకు తెలిపే బాధ్యత నేటి యువతరానిదే అని తెలిపినారు. మనమందరము దేశంలోని వివిధ పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను గుర్తించి, సంరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించాలని, కొన్ని పురాతన కట్టడాలు వివిధ కారణాలతో అంతరించి పోయే ప్రమాదంలో ఉన్నాయని, వాటిని సంరక్షించే బాధ్యతను మనము తీసుకోవలసి ఉంటుందని అన్నారు. నేటి ఆధునిక పోకడలు మనిషిలో మానవీయ విలువలు కనుమరుగయ్యేటట్లు చేస్తున్నాయని మనము దీనిని గుర్తించి భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార విలువలు పురాతన కట్టడాల యొక్క ప్రాధాన్యత వంటి వాటిని అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ వాణి, యువ టూరిజం క్ల బ్ కన్వీనర్ డాక్టర్ సదయకుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ డాక్టర్ వాణి డాక్టర్ సుమతి ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు నిర్వహించిన...మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్బీ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని 1, 2, 4, 5, 7, 8, 12, 14 వార్డులలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శంకర్పల్లి మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వం నమోదును చేయించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలను అంకితభావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ద్వారా ప్రతి బూత్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నారని దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అనంతరం దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పండిత్ రావు, మునిసిపల్ ప్రధాన కార్యదర్శులు ఎర్రోళ్ల రాజ్ కుమార్, మొరంగపల్లి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎన్ను ప్రభాకర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ మధుమోహనరెడ్డి, మునిసిపల్ కార్యదర్శి బిసొల్లా వెంకటేష్, బూత్ అధ్యక్షులు గుండ్ర నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, వినోద్, శ్రీనివాస్, రవీందర్ , చాకలి మల్లేశం, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ని దర్శించుకున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ - వాస్తవ తెలంగాణ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం లక్ష్మీ నృసింహ స్వామి దర్శనానికి వచ్చిన మల్లారెడ్డి కి అర్చకులు ఘనస్వాగతం పలికారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని నరసింహ స్వామి నీ కోరుకున్నానని మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, ఒగ్గు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ం న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బోరు నుంచి మీరు బయటకు బుధవారం వస్తున్నాయి మోటర్ ఆన్ చేయకుండా మీరు పైకి రావడం గత 20 సంవత్సరాల నుండి జరగని పని అని ఉద్యోగస్తులు భావిస్తున్నారు. భారీ వర్షాలు కురవడంతో బోర్ నుండి నీళ్ళు బయటకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు భూగర్భ జలాలు పెరగడం పై అధికారులు వర్షం వ్యక్తం చేశారు. బోర్ నుంచి నేరుగా నీళ్ల బయటకు వస్తున్నడంతో వివిధ శాఖల ఉద్యోగులతో పాటు స్థానికులు కూడా చూసేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఇక గత చరిత్రలోకి వెళితే, సంగారెడ్డి పట్టణానికి సమీపంలో ఉన్నటువంటి మల్కాపూర్ చెరువు నిండి అలుగువారడం వలన సంగారెడ్డిలో ప్రతి బోరుబావిలో మీరు ఎక్కువగా ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు. జిల్లాలోని అతిపెద్ద చెరువు అయినా మల్కాపురం చెరువు ఎప్పుడు నిండిన సంగారెడ్డి పట్టణంలో గాని చుట్టుపక్కల గ్రామాల్లో గాని మీరు ఫుల్లుగా ఉంటుందని మల్కాపూర్ అధికారులు ప్రజలు తెలుపుతున్నారు. కలెక్టర్ కార్యాలయంలో బోరు నుంచి నీరు బయటకు రావడం ఇదే ఫస్ట్ టైం అని ఉద్యోగస్తులందరూ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : ఉపాధ్యాయ పట్టభద్ర లా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన వారు ఈనెల 30 నుంచి నవంబర్ ఆరవ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ బుధవారం తెలిపారు. గతంలో ఓటు వేసిన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్, ఏ ఈ ఆర్ ఓ నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పట్టభద్రుల ఓటర్లు వారం నెంబర్ 18 ఉపాధ్యాయ ఓటరు ఫారం నెంబర్ 19 లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎవరు కూడా ఆబ్సెంట్ కాకుండా ఓటు నో సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## రైతు 2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

### సింగూరు కుడి కాలువ పూర్తి చేసి మండలానికి నీళ్లు ఇవ్వాలి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజురైతుల 2లక్షల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,వారికి తక్షణమే రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ రుణమాఫీ కాక కొత్త రుణాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగూరు కుడికాలువ పనులను వెంటనే పూర్తి చేసి సదాశివపేట మండలానికి నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారుల యొక్క నిర్లక్ష్యం వల్లనే ప్రస్తుతం నీళ్లు రావడంలేదని అన్నారు. రికార్డుల్లో కాలువలు పూర్తిచేసినట్లు బిల్లులు లేపుకుంటున్నారని, అయినా నేటికి ఇంకా కాలువలు పూర్తిగాకాక నీళ్లు రావడంలేదని అన్నారు. సింగూరు పక్కన ఉన్న మండలంలో నీళ్లు లేక రైతులు పత్తి పంటలు వేస్తూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆత్మకూరు రోడ్డును సింగూర్ వరకు డబల్ రోడ్డు గా విస్తరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైన నిధులను తక్షణమే కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్, నాయకులు పి అశోక్, మహేష్, పుష్పమ్మ, రాములు, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి గణపతి షుగర్ సీడీసీ చైర్మన్గా రామ్ రెడ్డి.



సంగారెడ్డి -వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి మండలంలోని పసల్వాది గ్రామంలోని గణపతి షుగర్స్ సీడీసీ చైర్మన్గా సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన గడియల రామ్ రెడ్డిని నియమిస్తూ షుగర్ కేన్ కమిషనర్ డైరెక్టర్ మల్సూర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనతో పాటు సభ్యులుగా సంగారెడ్డి మండలం పసల్వాదికి చెందిన కృష్ణమోహన్ వెంకట నరసయ్యలను నియమించారు. రామ్ రెడ్డి మాట్లాడుతూ తనకు సీడీసీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు రైతులకు అందరికీ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. చెరుకు పంటను పండించే రైతులకు సదా మీ సేవలో ఉంటానని ఆయన ప్రమాణం చేయడం జరిగినది. గణపతి షుగర్ ఫ్యాక్టరీలో ఏ పనిబడిన రైతులు తమకు విన్నవించుకుంటే వారి యొక్క పనులను సమయానంగా సమంగా చేస్తామని ఆయన తెలిపారు. తనకు టిడిపి చైర్మన్గా అవకాశం కల్పించినందుకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐ.ఎం.సి-ఇండియా ఆర్ట్ కాంటెస్ట్ లో నందికంది ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ ఎన్.శంకర్ మండల విద్యాధికారి





సదాశివపేటవాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో గల నందికంది ప్రాథమిక పాఠశాలను రూం టూ రీడ్ ప్రతినిధులు మరియు ఐ.ఎం.సి విదేశీ ప్రతినిధుల సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఐ.ఎం.సి ఇండియా ఆర్ట్ కాంటెస్ట్ లో భాగంగా వేసవి సెలవులలో నిర్వహించిన ఆర్ట్ కాంటెస్ట్ లో నందికంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని ఈ పోటీలో గెలుపొందినారు, గెలుపొందిన విద్యార్థులకుఐ.ఎం.సి-ఇండియా విదేశీ ప్రతినిధి యెట్, రూమ్ టు రీడ్ ఇండియా ప్రతినిధి శుభాంగి బహుమతుల ఇవ్వడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఏ.ఎం.ఓ అనురాధా పాల్గొనిరూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గ్రంథాలయాలను సద్వినియోగపరుచుకోవాలని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం పెంపొందించుకోవాలని సూచించారు.ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా చదవడం రాయడం నేర్చుకోవడంలో గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ఐ.ఎం.సి-ఇండియా ప్రతినిధులు పాఠశాలకు 20 వేయిల రూపాయల విలువ గల ప్రొజెక్టర్ ను అందజేసిన నందుకు వారి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నందికంది కాంప్లెక్స్ హెచ్.ఎం వినయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య, రూమ్ టూ రీడ్ రాష్ట్ర ప్రతినిధులు నరసింహచారి, యశస్విని,ప్రభు, సిఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనాయిపల్లి లో ఘనంగా వినాయక నిమజ్జనం ..



### చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు...



మనోహరబాద్ - వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : నవరాత్రులు పూర్తి చేసుకుని గణేషుని నిమజ్జనం కొలహాలంగా సాగింది మనోహరాబాద్ మండలం లోని కొనాయిపల్లి గ్రామంలో కశిర్ వద్ద నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల వేడుకలు కన్నుల పండుగగా పూర్తిచేసుకున్నాయి. బుధవారం గ్రామంలో వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించి వేడుకలలో చిన్న పెద్ద అందరు కలిసి కట్టుగా సందడిగా పాల్గొన్నారు. బాణా సంచాలు కలుస్తూ,డీజే సప్పుల్ల మధ్య వెళ్ళిరావయ్య గణపయ్య అంటూ విడుకోలు పలికారు. మహిళలు,చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి గ్రామ వినాయక భక్త బృందం సభ్యులు , గ్రామ పెద్దలు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నాగారం చైర్మన్ చంద్రారెడ్డి చే బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం





కీసర మండల - వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ...కీర్తిశేషులు "పండిత్ దీన్ దాయాల్ ఉపాధ్యాయా" జన్మదినం సందర్భంగా 'సేవ పక్షం'కార్యక్రమం బండ్లగూడ శక్తి కేంద్ర ఇంచార్జ్ మరియు బీజేవైఎం జిల్లా సెక్రెటరీ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో బీజేపి పార్టి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మరియు రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు విజయలక్ష్మి హాజరయ్యారు. నాగారం మున్సిపాలిటీ చైర్మన్ బీజేపీ నాయకులు చంద్రారెడ్డి చే జెండా ఆవిష్కరణ కార్యక్రమం తదనంతరం బండ్లగూడ మెయిన్ రోడ్డు పై బూత్ అధ్యక్షులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మరియు నాగారం మున్సిపాలిటీ లోనీ 17 వ వర్డ్ లో బీజేపి పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం నూ బీజేపీ నాయకులు చైర్మన్ చంద్రారెడ్డి, పార్టి కార్యదర్శి రవీందర్ రెడ్డి, మరియు నాయకులూ కలిసి విస్తృత స్థాయి లో సభ్యత్వాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలి సంపత్ యాదవ్,రవీందర్ రెడ్డి,కిషన్ సింగ్,రవీందర్ సింగ్,సురేందర్ రెడ్డి,సంధ్యా సింగ్,లతా బాయి,పవన్ సింగ్,సాయి,కిరణ్ కుమార్, అప్పా రావు, సీనియర్ నాయకులు టి.రఘునాథ్ సింగ్,(మాజీ వార్డు సభ్యులు) టి.హరినాథ్ సింగ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిన్నారంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు





జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిన్నారం బీజేపీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 37వ పోలింగ్ అధ్యక్షులు ఏర్పుల వీరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిన్నారం బీజేపీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 37వ పోలింగ్ అధ్యక్షులు ఏర్పుల వీరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పండితుదిన్ దయాల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లా కంది మండలంపండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. పండితు దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కందిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. సాధన కోసం కృషి చేద్దాము అని పండిత్ దీన్ దయాల్ జయంతిని ప్రజలందరూ జరుపుకోవాలని ప్రజల కోసం ఆయన చేసిన కృషిని మర్చిపోరాదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు

## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆరోస్థానానికి రిషబ్ పంత్..



దిగజారిన రోహిత్, విరాట్ ర్యాంకులు టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ టెస్టుల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన అదరగొడుతున్నాడు. అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లిన ఈ వికెట్ కీపర్ ఆరో స్థానానికి చేరుకున్నారు. అదే సమయంలో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ర్యాంకులు దిగజారాయి.
ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆరోస్థానానికి రిషబ్ పంత్.. దిగజారిన రోహిత్, విరాట్ ర్యాంకులుటీమిండియా

# సినిమా



## క్రేజీ కాంబో.. సూర్య, విక్రమ్, శంకర్ సినిమా ఆన్ ది వే ..!

భారత చలన చిత్రపరిశ్రమలో లీడింగ్ పొజిషన్‌లో ఉన్న స్టార్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటారు చియాన్ విక్రమ్ , సూర్య . ఇక దశాబ్దాల కిందే భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతి కొద్దిమంది దర్శకదిగ్గజాల్లో ముందువరుసలో ఉంటాడు శంకర్ ఈ ముగ్గురి కాంబోలో సినిమా వస్తుందంటే ఎలా ఉంటుంది. అభిమానులు, మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పాలి.
క్రేజీ కాంబో.. సూర్య, విక్రమ్, శంకర్ సినిమా ఆన్ ది వే ..!
భారత చలన చిత్రపరిశ్రమలో లీడింగ్ పొజిషన్‌లో ఉన్న స్టార్ సెలబ్

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850